షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 246 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 18 జూలై 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 246 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 18 july 2024 PAGES : 8 PRICE : 5/-



# చంద్రబాబు మారారు.. కానీ ఎమ్మెల్యేలు?

## భూకబ్జాలు, భౌతిక దాడులతోనే వైసిపి పతనం
## అదే బాట పడుతున్న టిడిపి నేతలు
## ఆదిలోనే సిఎం చంద్రబాబు అడ్డుకట్ట వేసేనా ?
## శాఖలకు వన్నె తెచ్చేందుకు కృషి చేస్తున్న మంత్రులు
## చోటా నేతలతోనే ఎమ్మెల్యేలకు గండం..!

*అవును 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా చేసిన ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మారారు. గతానికి భిన్నంగా పరిపాలన సాగించేందుకు ఎత్తులకు పై ఎత్తులు వేసుకుంటున్నారు. జనసేన, బిజెపితో కలిసి రాష్ట్రంలో తిరుగులేని మెజార్టీ సాధించి నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు ఆచి తూచి అడుగులు వేస్తున్నారు. ఆయనలో చాలా మార్పు వచ్చింది. వచ్చిన మార్పంతా రాష్ట్ర అభివృద్ధి కోసమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే గడిచిన నెల రోజుల్లో టీడీపీ నేతల తీరుపై షణ్ముఖ వెలుగు విశ్లేషణాత్మక కథనం మీ కోసం.....!*

(షణ్ముఖ వెలుగు ప్రత్యేక ప్రతినిధి, అమరావతి, జులై 17)

# వైసీపీ అరాచక పాలనతో నష్టం!



- తాము సంపద సృష్టిస్తున్నాం
- అందుకే అమరావతి చుట్టూ రహదారుల నిర్మాణం వేగంగా చేపట్టాం
- సంపద సృష్టికి కొంత సమయం పడుతుంది
- జీతాలు ఇవ్వాలి కాబట్టే కొంత అప్పులు తీసుకోవాల్సి వస్తుంది
- ఏపీలో రాజకీయ పరిస్థితుల గురించి జేపీ నడ్డాతో చర్చించాం
- స్థానిక సంస్థల ఎన్నికల సంసిద్ధత గురించి చర్చించాం
- సంస్థాగతంగా పార్టీ విస్తరించేందుకు ప్రయత్నాలు చేయాలని చూస్తున్నాం
- హస్తినలో బిజీ బిజీగా మంత్రి సత్యకుమార్

ఢిల్లీ

వైసీపీ అరాచక పాలన కారణంగా ఏపీ అన్ని రకాలుగా వెనుకబడిందని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. తాము సంపద సృష్టిస్తున్నామని.. అందుకే అమరావతి చుట్టూ రహదారుల నిర్మాణం వేగంగా చేపట్టామని వివరించారు. సంపద సృష్టికి కొంత సమయం పడుతుందన్నారు. జీతాలు ఇవ్వాలి కాబట్టే కొంత అప్పులు తీసుకోవాల్సి వస్తుందని చెప్పారు. ఢిల్లీలో మంత్రి సత్యకుమార్ బిజీ బిజీగా ఉన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌ను

- మిగతా3లో




# నేటి నుంచి జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం

- జనసేన పార్టీకి ప్రస్తుతం 6.47 లక్షల మంది క్రియాశీలక సభ్యులు
- 9 లక్షల క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయడమే లక్ష్యంగా రేపటి నుంచి కొత్త సభ్యత్వాల నమోదు
- క్రియాశీలక సభ్యత్వం పొందే ప్రతి ఒక్కరికీ ప్రమాద, జీవిత బీమా

# దయచేసి మమ్మల్ని సంప్రదించండి

- నాస్కామ్ సభ్యులకు ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆహ్వానం
- ఏపీలో పెట్టుబడులపై నారా లోకేష్ ఆసక్తికర ట్వీట్
- కర్నాటకలో తెచ్చిన కొత్త చట్టంపై ఇన్వెస్టర్లు, బిజినెస్ పీపుల్, నాస్కాం వంటి ఆర్గనైజేషన్స్ నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి
- దేశ వ్యాప్తంగా కర్నాటక చట్టంపై చర్చ మొదలైన తరుణంలో ఆ పరిణామాలను అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాం
- ఇన్వెస్టర్ల ఆవేదన, అభ్యంతరాలు తాను అర్థం చేసుకున్నాం
- ఏపీలో ఎటువంటి ఆంక్షలు, ఇబ్బందులు ఉండవు



అమరావతి

ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలలో స్థానికులకు రిజర్వేషన్ కల్పించాలన్న బిల్లుకు కర్ణాటక మంత్రివర్గం ఆమోదం తెలపడంపై నాస్కామ్ (నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్ వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్) తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇలాంటి రిజర్వేషన్ల వల్ల కంపెనీల్లో నిపుణులైన ఉద్యోగుల కొరత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. స్థానికులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ వల్ల ప్రతిభావంతులైన ఉద్యోగులు లేక పనితీరు కుంటుపడుతుందని, తద్వారా సాఫ్ట్ వేర్ కంపెనీలు తరలిపోయే ప్రమాదం ఉందని నాస్కామ్ స్పష్టం చేసింది. దీనిపై ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులపై ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ఆసక్తికర ట్వీట్ చేశారు. కర్నాటక ప్రభుత్వం

- మిగతా3లో



# గత ప్రభుత్వం సేఫ్టీ ఆడిట్‌ను థర్డ్ పార్టీకి ఇచ్చింది

అమరావతి

పరిశ్రమల్లో వరుస ప్రమాదాలు జరగడం దురదృష్టకరం అని ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గత ప్రభుత్వం పరిశ్రమలకు సంబంధించిన సేఫ్టీ ఆడిట్ ను థర్డ్ పార్టీకి అప్పగించిందని ఆరోపించారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న సేఫ్టీ ఆడిట్ ను థర్డ్ పార్టీకి ఇవ్వడం వల్ల పరిశ్రమల తనిఖీ వ్యవస్థ నిర్వీర్యం అయిందని మంత్రి పేర్కొన్నారు. సేఫ్టీ ఆడిట్ అంశంలో ఇకపై ప్రభుత్వ నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. బూడిద దోపిడీ కోసం పెద్దిరెడ్డి జెన్ కోలో అవినీతిని ప్రోత్సహించారని ఆరోపించారు. ఇసుక మాఫియాతో వైసీపీ నేతలు కార్మికుల పొట్టకొట్టారని విమర్శించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ఇసుక విధానంపై వైసీపీ విమర్శలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు.

# వైసీపీ అరాచక పాలనతో నష్టం..!!

-మొదటిపేజీ తరువాయి

సత్యకుమార్ ఈరోజు(బుధవారం) కలిశారు. ఏపీలో రాజకీయ పరిస్థితుల గురించి జేపీ నడ్డాతో చర్చించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సంసిద్ధత గురించి చర్చించామని అన్నారు. సంస్థాగతంగా పార్టీ విస్తరించేందుకు ప్రయత్నాలు చేయాలని చూస్తున్నామని వివరించారు.

**జాతీయస్థాయిలో అధ్యక్ష మార్పులు...**

జాతీయస్థాయిలో అధ్యక్ష మార్పులుంటాయని చెప్పారు. ఏపీలో మార్పులు ఉంటాయా లేదా అన్నది తాను చెప్పలేనని అన్నారు. రాష్ట్రంలో పరిస్థితులను వివరించి, ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించానని అన్నారు. అలాగే గత ప్రభుత్వం ఐదేళ్లుగా రాష్ట్రంలో ఆరోగ్య విభాగాన్ని భ్రష్టుపట్టించిన విధానాన్ని కూడా వివరించానని చెప్పారు. 11 టీచింగ్ మెడికల్ కాలేజీలు ఉంటే, 6 కాలేజీల్లో మాత్రమే కేటలాగ్స్ ఉన్నాయన్నారు. మిగతా 5 కాలేజీలకు కేటలాగ్స్ మంజూరు చేయాలని కోరానని అన్నారు. కేన్సర్‌కి సంబంధించి మరికొన్ని కేంద్రాలు మంజూరు చేయాలని కోరానని తెలిపారు. %చీూఎవీ% నుంచి నిధులు మంజూరు చేసే ప్రొవిజన్ లేదన్నారు. అయితే రూ. 300 కోట్లు మంజూరు చేయాలని కోరానని అన్నారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను పాత జిల్లాల లెక్కన మంజూరు చేశారని తెలిపారు.

**మెట్రో విషయంలో డీపీఆర్ సరిగా ఇవ్వలేదు..**

"కొత్తగా జిల్లాలు ఏర్పడ్డ నేపథ్యంలో ఆ ప్రకారం మంజూరు చేయాలి. గ్రామీణ ఆరోగ్య మందిర్ల నిర్మాణానికి సహకారం అందించాలి. ఆరోగ్య మందిర్లలో సిబ్బందికి జీతాలు చెల్లించడం కోసం రూ. 1,000 కోట్లు అందించాలి. అరాచక పాలన కారణంగా ఏపీ అన్ని రకాలుగా వెనుకబడింది. రాష్ట్రంలో గత 45 రోజులుగా అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి కేంద్ర మంత్రికి వివరించా. ఉచిత ఇసుక, సామాజిక భద్రత స్కీమ్స్ తదితర పథకాల గురించి చెప్పాను. సీఎం చంద్రబాబు ఢిల్లీ వచ్చిన ప్రతిసారీ రాష్ట్రానికి ఏదో ఒకటి సాధించుకుని వెళ్తున్నారు. అమరావతి రింగ్ రోడ్డు ప్రాజెక్టు సామాన్య విషయం కాదు. భారత్ పెట్రో రిఫైనరీ, విశాఖ మెట్రో రైల్ ఇలా చాలా విభజన హామీలను సాధించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. గత ప్రభుత్వం అమరావతిని స్మశానం చేయడం కోసం పనిచేసింది. రింగ్ రోడ్ వచ్చి ఉంటే ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారిపోయేవి. విశాఖపట్నం మెట్రో విషయంలో డీపీఆర్ రివైజ్ చేసి పంపించమంటే ఇంతవరకు గత ప్రభుత్వం ఇవ్వలేదు. విశాఖను పాలనా రాజధాని అన్నారు తప్ప చిత్తశుద్ధి ప్రదర్శించలేదు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం, రాజకీయ వివక్ష లేకుండా ప్రభుత్వ ఫలాలు అందరికీ అందడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అధికారం కోల్పోయి 2 నెలలు కూడా కాకముందే మైండ్ గేమ్ ఆడుతూ రాజకీయ విమర్శలు చేస్తున్నారు" అని మంత్రి సత్యకుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

**రాజకీయాల్లో విమర్శలు అవసరమే...**

"ప్రజాతీర్పుపై ఆత్మవిమర్శ చేసుకోకుండా వ్యవహరిస్తున్నారు. స్టాండర్డ్ ప్రొటోకాల్ ప్రకారం సీజనల్ వ్యాధుల గురించి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. ఏప్రిల్ నెల నుంచే ఈ ఏర్పాట్లు చేయాలి. మేం అధికారంలోకి వచ్చింది జూన్ నెలలో. వారు అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేదు. మేము అధికారంలోకి వచ్చాక ఉదాసీనత లేకుండా పనిచేస్తున్నాం. జగ్గయ్యపేటలో ఐదేళ్లుగా క్లోరినేషన్ జరగలేదు. ఫిల్టర్లు మార్చలేదు. ఓవర్‌హెడ్ ట్యాంకుకు నిచ్చెన లేకపోవడం వల్ల క్లోరినేషన్ జరగడం లేదు. నిర్వహణ లేకపోవడం వల్ల ఎంత ఇబ్బంది తలెత్తుతుందో ఇదే ఉదాహరణ. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ జింక్ ట్యాబ్లెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందిస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సంక్షేమం అసాధ్యం. అయినా సరే సంక్షేమం, అభివృద్ధి – రెండూ చేస్తున్నాం. నాలుగేళ్లుగా సుగాలి ప్రీతి కేసులో ఏమీ చేయకుండా, ఇప్పుడొచ్చి మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు.

# చంద్రబాబు మారారు కానీ ఎమ్మెల్యేలు?

అక్రమాలకు, అవినీతికి తావులేకుండా, సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉంచేందుకే ఉచిత ఇసుక విధానం అమల్లోకి తెచ్చామని, దాన్ని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యేలు, నాయకులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలెవరూ ఇసుక విషయంలో జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని, ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని ఆయన తెలిపారు. ఇసుక అవసరానికి తప్ప, అమ్మకానికి కాదు. ఎమ్మెల్యేలు, పార్టీ నాయకుల్లో ఎవరు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకులు ఇసుక అక్రమాల్ని వ్యవస్థీకృత నేరంగా మార్చేశారని, ఇసుక మాఫియా పేట్రేగిందని ఆయన మండిపడ్డారు. దొంగ సర్టిఫికెట్లతో సుప్రీంకోర్టును తప్పుదారి పట్టించారని, ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలించారని, ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆయన పేర్కొన్నారు. జరిగిన ప్రతి మంత్రివర్గ సమావేశంలో ఉచిత ఇసుకతో పాటు పలు అంశాలపై చర్చించారు. అక్టోబర్ వరకు కొత్త ఇసుక రీచ్లు ఉండవని, అప్పటి వరకు ప్రస్తుతం డంపింగ్ యార్డులలో ఉన్న నిల్వలు, బోట్స్మెన్ సొసైటీలు తవ్వి తీసిన, నదుల్లో పూడిక తీయడం ద్వారా వచ్చిన ఇసుక అందుబాటులో ఉంటుందన్నారు. మూడు నెలలకు కోటి టన్నుల ఇసుక అవసరమవుతుందని అంచనా వేస్తున్నామని, ప్రస్తుతం అందుబాటులో ఉన్నది అక్టోబరు వరకు సరిపోతుందని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు దాటిన సందర్భంగా మంత్రులు, ప్రభుత్వ పనితీరు పై చర్చ జరిగింది. పరిపాలనలో మెరుగైన విధానాలు ప్రవేశపెట్టేందుకు, అవసరమైన శిక్షణనిచ్చేందుకు గ్లోబల్ ఇనిస్టూట్యూట్ ఫర్ గుడ్ అడ్మినిస్ట్రేషన్ పేరుతో ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్టు చంద్రబాబు తెలిపారు. మంత్రులు వారి శాఖల వారీగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలని చంద్రబాబు సూచించారు. ఆయా శాఖల్లో గత ప్రభుత్వం చేసిన అరాచకాలు, అక్రమాల్ని లోతుగా తరచి చూడాలని, చాలా శాఖలకు సంబంధించి గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన బిల్లుల వివరాలు ఇంకా బయటపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆర్థికేతర అంశాల అమలు పై వెంటనే దృష్టి పెట్టాలని తెలిపారు. మంత్రులు తరచూ క్షేత్ర పర్యటనలకు వెళ్లాలన్నారు. అధికారిక వ్యవహారాల్లో వారి కుటుంబసభ్యుల జోక్యం వద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వం పై సామాజిక మాధ్యమాల్లో వైసీపీ అదే పనిగా బురదజల్లుతుందని, దాన్ని మంత్రులు గట్టిగా తిప్పికొట్టాలని ఆయన సూచించారు. ఎన్డీయే ప్రభుత్వం బాగా పనిచేస్తోందన్న భావన ప్రజల్లో ఉందని, దాన్ని సుస్థిర పరుచుకునేందుకు మరింతగా శ్రమించాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలు, వాటివల్ల వస్తున్న ఫలితాలు, ప్రజలకు జరుగుతున్న మేలు స్పష్టంగా కనిపించాలన్నారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుకు ప్రణాళిక రూపొందించాలని ఆయన తెలిపారు. మంత్రులు వేగం పెంచాలని, వారి శాఖల పై వీలైనంత త్వరగా అవగాహన పెంచుకోవాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన అత్యంత వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తూ వచ్చే శాసనసభ సమావేశాల్లోనే బిల్లు పెట్టాలని మంత్రిమండలి నిర్ణయించింది. చట్టం పై చర్చ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన కల్యాణ్ మాట్లాడుతూ ఆడపిల్లలకు పసుపు కుంకుమగా ఫొటో స్టాట్ కాపీలు ఇస్తే ఏం చేసుకుంటారని వ్యాఖ్యానించారు. ఆ చట్టం వల్ల దీర్ఘకాలంలో చాలా ప్రమాదాలున్నాయని, దాని పై ప్రజల్లో విస్తృతంగా చర్చ జరగాలని మంత్రిమండలి అభిప్రాయపడింది. గత ప్రభుత్వం దాన్ని అడ్డుపెట్టుకుని చట్టం చేసేసిందని మంత్రిమండలి ధ్వజమెత్తింది. ప్రస్తుతం రైతులకు పాసుబుక్, ల్యాండ్ టైటిల్ బుక్ ఉన్నాయని, అవి సరిపోతాయని, కొత్తగా చట్టమేమీ అవసరం లేదని మంత్రిమండలి అభిప్రాయపడింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛను మొత్తాన్ని రూ.4 వేలకు పెంచడంతో పాటు, అంతకు ముందు నెలలకు సంబంధించిన రూ.3 వేలు కూడా కలిపి జులై నెల ఒకటో తేదీన రూ.7 వేల చొప్పున ఇవ్వడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయని మంత్రిమండలి అభిప్రాయపడింది. వచ్చే నెల పింఛన్ల పంపిణీలోనూ మంత్రులు, ఎమ్మెల్యేలు విధిగా పాల్గొనాలని నిర్ణయించారు. పింఛన్లపై ఏటా రూ.33 నుంచి 35 వేల కోట్లు వెచ్చిస్తున్నందున, దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా నిలిపివేసిన అన్న క్యాంటీన్లను ఆగస్టు 15 నుంచి మళ్లీ ప్రారంభించాలని మంత్రిమండలి నిర్ణయించింది. కనీసం 100 క్యాంటీన్లతో ఈ పథకాన్ని ప్రారంభించాలని, క్రమంగా సంఖ్య పెంచుకుంటూ వెళ్లాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ ప్రకటించామని, పోస్టుల భర్తీ ప్రక్రియ సాగుతోందని, నైపుణ్య గణన జరుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగిందని, పరిశ్రమల ఏర్పాటుకు వారు ఆసక్తిగా ఉన్నా వైసీపీ పాలన నాటి చేదు అనుభవాల్ని ఇంకా మర్చిపోలేకపోతున్నారని, అప్పటి భూతాన్ని చూసి ఇంకా భయపడుతున్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. దానికి కొందరు మంత్రులు స్పందిస్తూ ఆ భూతాన్ని సీసాలో బంధించి పాతరేశామని చెప్పి వారిలో విశ్వాసం కలిగించండి అని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ పతనంతో రాష్ట్ర ప్రజలు మాత్రం చాలా ఊరట పొందుతున్నారని, స్వేచ్ఛగా బతుకుతున్నామన్న భావనలో వారున్నారని మంత్రులు పేర్కొన్నారు. కొన్ని గోప్యంగా ఉండడమే మంచిది. చంద్రబాబు ఢిల్లీ పర్యటన అంశం చర్చకు వచ్చింది. దాని పై ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు, రాష్ట్రానికి సంబంధించిన పనులు ఉన్నాయి కదా. ప్రభుత్వం చేసిన మంచి పనులనూ ప్రజలకు సమర్థంగా చెప్పలేకపోతున్నామన్న అభిప్రాయం వ్యక్తమైంది. గత ప్రభుత్వం రైతులకు చెల్లించకుండా బకాయి పెట్టిన డబ్బులో రూ.1,000 కోట్లు ఎన్డీయే అధికారంలోకి వచ్చాక అప్పు తెచ్చి మరీ చెల్లించిందని, కానీ ఆ విషయాన్ని ప్రజల్లోకి సరిగ్గా తీసుకెళ్లలేకపోయామన్న అభిప్రాయం వ్యక్తమైంది.

**భూకబ్జాలతోనే వైసిపి పతనం**

రాష్ట్రంలో గత ఐదేళ్ల పాలనలో భూకబ్జాలతోనే వైసీపీ ప్రభుత్వం పతనమైంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మినహా మంత్రులందరూ ఓడిపోవడం, కనీసం శాసనసభలో ప్రతిక్ష హోదా కూడా లేకుండా కేవలం 11 మంది ఎమ్మెల్యేలే గెలవడం వైసీపీ చేసిన అరాచకాలకు నిదర్శనంగా కనిపిస్తోంది. ఈ అరాచకాలు అనంతపురం జిల్లా నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు జరిగాయనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఎమ్మెల్యేలను అడ్డం పెట్టుకొని ఆ పార్టీ నాయకులు కొందరు భూ దందాలు చేయగా కొన్ని చోట్ల ఎమ్మెల్యేలు ఏకంగా మంత్రులు సైతం ఈ భూకబ్జాల్లో ప్రత్యక్షంగా ఉన్నట్లు తేటతెల్లమవుతుంది. ఈ క్రమంలోనే వైసీపీ చిత్తు చిత్తుగా ఓడిపోయిన తర్వాత వైసీపీ చేసిన అరాచకాలు, భూకబ్జాలు భారీ కుంభకోణాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. ప్రజలకు నేరుగా డిబిటి ద్వారా సంక్షేమ పథకాల నగదును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినప్పటికీ ఎన్నికల్లో మాత్రం ప్రజలు జగన్‌ను నమ్మలేదు. దీనంతటికి కారణం ఆ పార్టీ నాయకులు చేసిన తప్పిదాలే వైసీపీకి శాపాలుగా మారాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**అదే బాట పడుతున్న టిడిపి నేతలు**

అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్న టిడిపిలోని కొందరు నేతలు గత ఐదేళ్ల కాలంలో వైసీపీ చేసిన అక్రమాలు, అన్యాయాలు, భూదందాల బాటలోనే వీరు కూడా కొన్ని చోట్ల నడుస్తున్నట్లు కనిపిస్తోంది. అధికార దాహంతో ఉన్న ఎమ్మెల్యేలు, నాయకులు అవకాశం ఉన్న చోట్ల భూదందాలకు పాల్పడుతున్నారు. వైసీపీ బాటలోనే నడుస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రం పార్టీ క్యాడర్‌కు ఆచి తుచి అడుగులు వేయాలని, అవినీతికి పాల్పడితే సహించేది లేదంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ కొందరు ఎమ్మెల్యేలు, ఆ పార్టీ చోటా నేతలు చంద్రబాబు మాట పెడచెవిన పెట్టి వైసీపీ చేసిన భూదందాలు, దాడులను కొనసాగిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే వైసీపీ ప్రభుత్వం లాగే టిడిపికి కూడా ఒక్క ఛాన్స్‌తోనే నూకలు చెల్లే అవకాశం లేకపోలేదు.

**ఆదిలోనే సిఎం చంద్రబాబు అడ్డుకట్ట వేసేనా**

జరిగే ప్రతి టిడిపి సమావేశంలోనూ, మంత్రి మండలి సమావేశంలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవినీతికి ఆస్కారం లేకుండా పాలన సాగిద్దామని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని పదే పదే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు తెలిసినా, ఎమ్మెల్యేల స్థానంలో వారి బంధువులు పెత్తనం చెలాయించేటట్లు చేసినా వెంటనే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనితీరు మార్చుకోవాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. లేకుంటే ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా పలు జిల్లాల్లో ఎమ్మెల్యేల స్థానంలో వారి కుటుంబీకులు పెత్తనం చెలాయిస్తూనే ఉన్నారు. రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న పలు జిల్లాల్లోని ఎమ్మెల్యే అవినీతికి ద్వారాలు తెరిచినట్లు బహిరంగంగానే తెలుస్తోంది.

**శాఖలకు వన్నె తెచ్చేందుకు కృషి చేస్తున్న మంత్రులు**

చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో 17 మంది కొత్త వారికి మంత్రి పదవులు ఇచ్చారు. వారందరికీ దిశా నిర్దేశం చేస్తున్నారు. శాఖలపై పట్టు పెంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేస్తున్నారు. వారంలో రెండు రోజులైన రాజధానిలోని వారి కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని, వారంలో ఒక రోజైనా పార్టీ కేంద్ర కార్యాలయానికి హాజరు కావాలని చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో ఎవరి శాఖల పై వారు పట్టు పెంచుకోవాలని చెబుతున్నారు. అధికారులు మమేకమై తమ శాఖల ద్వారా ప్రజలకు చేరువయ్యే పాలన అందించేకు కృషి చేయాలని కోరుతున్నారు. మంత్రులు సైతం కొత్త వారైనప్పటికీ వారి వారి శాఖలపై పట్టు పెంచుకునేందుకు కృషి చేస్తున్నారు. వారి వారి శాఖల పరిధిలో ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధమవుతున్నారు. గత వైసీపీ పాలనలో మంత్రులుగా చలామణి అయినా చాలా మంది కేవలం ప్రతిపక్ష నేతలను వారి కుటుంబాలను తిట్టేందుకు సమయం కేటాయించారే తప్ప వారి శాఖల్లో ఏ నాడైనా సమీక్షలు చేశారా అంటే లేదనే సమాధానం ప్రజల నుంచి వినిపిస్తుంది. ప్రతిపక్ష నేతల వ్యక్తిగత విషయాలు, వారి కుటుంబ సభ్యులను తూలనాడడంతోనే ప్రజలు వారిని ఛీత్కరించుకున్నారని ఎన్నికల్లో స్పష్టమైంది. చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో ఆ దూషణలకు దూరంగా ఉండాలని క్యాడర్‌ను అటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు సూచించారు.

**చోటా నేతలతోనే ఎమ్మెల్యేలకు గండం**

చోటా నేతలతోనే ఎమ్మెల్యేలలకు గండం పొంచి ఉన్నట్లు కనిపిస్తోంది. చోటా నేతలు తమ నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు శాయ శక్తుల కృషి చేశారని చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలోనే పలు హామీలు సైతం తీసుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిస్తే ఫలానా పని నాకే ఇవ్వాలి అని కొందరు, ఆ పదవిని నాకిస్తేనే అని మరికొందరు ఇలా పలు రకాల హామీలు పొంది ఉన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చోటా నేతలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం ఎమ్మెల్యేలకు భారంగా మారుతుంది. దీంతో చోటా నేతలు చాలా చోట్ల ఇప్పటికే ఎమ్మెల్యేల పై ఎదురు దాడికి దిగుతున్నారు. నమ్మించి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చి వంద రోజులు కూడా పూర్తికాక ముందే ఎమ్మెల్యేలపై అసమ్మతి పెరుగుతుంది. మండలాల్లో తమకు తెలియకుండా ఏ అధికారి ఏ పని చేయకూడదని హుకుం జారీ చేస్తున్నారు. వాస్తవానికి ఈ విషయాలన్ని ఎమ్మెల్యేలకు తెలిసినా మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాగా కొనసాగితే గత వైసీపీ ప్రభుత్వానికి పట్టిన గతే టీడీపీకి పట్టడం ఖాయంగా కనిపిస్తుంది.

**ప్రజల్లో ఇలా.....**

గడిచిన నెల రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరుకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేల తీరుకు చాలా వ్యత్యాసం ఉందని ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఓ వైపు ప్రతి సమావేశంలో చంద్రబాబునాయుడు గత వైసీపీ పాలకులు చేసిన తప్పులు చేయవద్దని చిలక్కుచెప్పినట్లు చెబుతూనే ఉన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు చెడ్డ పేరు తెచ్చుకోవద్దని సూచిస్తున్నారు. తన కాళ్లకు దండం పెట్టే సంస్కృతికి చరమగీతం పాడారు. ఇలా చెప్పుకుంటూ పోతే చంద్రబాబును మారిన చంద్రబాబుగా ప్రజలు చూస్తున్నారు...కానీ ఎమ్మెల్యేల పేరు చెప్పి కొంత మంది చోటా నేతలు తామే పార్టీని గెలిపించామని విర్రవీగుతున్నారు. ఈ విజయం ఏ నాయకుడు కష్టం ది కాదు అని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ గెలుపు కేవలం గత పాలకుల ఒంటెద్దు పోకడలు, భూ కబ్జాలు, దాడులు, వ్యక్తిగత దూషణలతోనే ప్రజలు విసుగు చెంది సంక్షేమం ఐదేళ్లపాటు నిర్విరామంగా అందించినా ఆ పార్టీకి చుక్కలు చూపించారు. ప్రస్తుతం వైసీపీ నేతలు చేసిన తప్పులనే టీడీపీ నేతలు ఆది నుంచి ప్రారంభిస్తున్నారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, చోటా నేతలు పాటిస్తూ ముందుకు సాగి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తారో, గత వైసీపీ బాటలోనే నడిచి మరింత చెడ్డ పేరు మూట గట్టుకుంటారో వేచి చూడాల్సిందే....!

## నేటి నుంచి జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీకి ప్రస్తుతం 6.47 లక్షల మంది క్రియాశీలక సభ్యులు ఉన్నారు. తాజాగా, 9 లక్షల క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయడమే లక్ష్యంగా రేపటి నుంచి కొత్త సభ్యత్వాల నమోదు చేపట్టనున్నారు. జులై 18 నుంచి 28 వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగనుంది. క్రియాశీలక సభ్యత్వం పొందే ప్రతి ఒక్కరికీ ప్రమాద, జీవిత బీమా కూడా అందించనున్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో... కొత్త సభ్యులను చేర్చుకోవడంతో పాటు, పాత సభ్యత్వాల రెన్యువల్ కూడా చేపట్టనున్నారు.

గతంలో సభ్యత్వాల నమోదుకు 15 మంది జనసేన పార్టీ వాలంటీర్లకు మాత్రమే లాగిన్ ఐడీ ఇచ్చేవాళ్లు. ఈసారి 50 మంది జనసేన పార్టీ వాలంటీర్లకు లాగిన్ ఐడీ ఇస్తున్నారు.

## దయచేసి మమ్మల్ని సంప్రదించండి...

-మొదటిపేజీ తరువాయి

తెచ్చిన స్థానికులకు ఉద్యోగాలు అనే చట్టంపై జరుగుతున్న వివాదాన్ని ఉద్దేశించి . నారా లోకేష్ ట్వీట్ చేశారు. కర్నాటకలో తెచ్చిన కొత్త చట్టంపై ఇన్వెస్టర్లు, బిజినెస్ పీపుల్, నాస్కాం వంటి ఆర్గనైజేషన్స్ నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయని చెప్పారు. దేశ వ్యాప్తంగా కర్నాటక చట్టంపై చర్చ మొదలైన తరుణంలో ఆ పరిణామాలను అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

నాస్కాం ట్వీట్‌ను రీ ట్వీట్ చేస్తూ ఏపీలో పెట్టుబడులపై లోకేష్ ట్వీట్ చేశారు. ఇన్వెస్టర్ల ఆవేదన, అభ్యంతరాలు తాను అర్థం చేసుకున్నానని ఏపీలో ఎటువంటి ఆంక్షలు, ఇబ్బందులు ఉండవని, పెట్టుబడులు పెట్టొచ్చంటూ ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. ఐటీ, ఐటీ ఆధారిత సేవలు, డాటా సెంటర్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి రంగాల్లో విశాఖలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానం పలికారు. ఏపీ ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు, నిబంధనలు పెట్టదని....ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని ప్రకటించారు. ఉత్తమ పాలసీలు, మౌలిక సదుపాయాలు, నిరంతర విద్యుత్ తో పెట్టుబడులకు అనుకూలం వాతావరణం కల్పిస్తామని లోకేష్ తెలిపారు. నిపుణులైన యువత, మానవ వనరులు ఏపీలో పుష్కలంగా ఉన్నాయని, పెట్టుబడులు పెట్టమని నారా లోకేష్ పేర్కొన్నారు.

మరోవైపు రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఏపీలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజ పారిశ్రామిక సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. దాదాపు రూ.75 వేల కోట్ల పెట్టుబడులతో రాష్ట్రంలో ఆయుల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేందుకు దిగ్గజ ప్రభుత్వ రంగ సంస్థ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) ముందుకొచ్చిన విషయం తెలిసిందే. దీంతో పాటు మరిన్ని పరిశ్రమలో ఏపీలో పెట్టవచ్చని నారా లోకేష్ బంపర్ ఆఫర్ ఇచ్చారు. తాము కూడా రాష్ట్రంలో రూ.4 వేల కోట్ల పెట్టుబడులు పెడతామంటూ వియత్నాంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో మంచి పేరున్న విన్‌ఫాస్ట్ కంపెనీ సీఈవో పామ్ సాన్ చౌ, ఆ సంస్థ ప్రతినిధులు కూడా ముందుకు వచ్చారు.

ఐటీ రంగంలోనే అత్యుత్తమ స్థాయి సౌకర్యాలను మీకు కల్పిస్తామని ఈ సందర్భంగా మాటిస్తున్నాను. ఎలాంటి అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వం తరపున ఎలాంటి ఆంక్షలు లేని రీతిలో అత్యంత అనుకూలవంతమైన నిపుణులను మీకు అందిస్తాం. మీ ఐటీ వ్యాపారాలకు స్వాగతం పలికేందుకు ఏపీ సిద్ధంగా ఉంది. దయచేసి మమ్మల్ని సంప్రదించండి" అంటూ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు.

## అధికారం వచ్చినా... ఆనందం ఆవిరి

**విజయవాడ :** వైఎస్ జగన్ ను అధికారంలోకి దించాలనుకున్నారు. దించేశారు. ఇందుకోసం ఏడు పదుల వయసులో ఆయన పడిన కష్టాన్ని ఎవరూ కాదనలేరు. జైల్లోకి వెళ్లారు. అయినా 2019 ఎన్నికల్లో ఓటమి పాలయిన నాటి నుంచి పార్టీని తిరిగి నిలబెట్టేందుకు ఆయన చేపట్టిన ప్రతి చర్య అభినందనీయమే. ఏమాత్రం నిరాశ పడలేదు. నేతలు ఒకింత దూరంగా ఉన్నా.. క్యాడర్ వద్దకు తానే వెళ్లి వారిని యాక్టివ్ చేయగలిగారు. ఇక కూటమిగా ఏర్పాటు కావడంతో ఆయన చూపించిన సహనాన్ని ఎవరూ తోసిపుచ్చలేరు. అన్నీ భరిస్తూ... విజయం కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. అనుకున్న సమయం రానే వచ్చింది. గతంలో ఎన్నడూ రానంత విజయం దక్కింది. ఎంతగా అంటే ప్రజల మూడ్ ను చూస్తుంటే టీడీపీ ఒంటరిగా పోటీ చేసినా గెలిచేదన్న లెక్కలు ఇప్పుడు వినిపిస్తున్నాయి.సరే... అదలా ఉంచితే.. ఇప్పుడు గెలిచి ముఖ్యమంత్రి పదవి చేపట్టినా చంద్రబాబు లో ఆనందం కనిపించడం లేదు. ఖజానా ఖాళీ అయింది. ఈసారి ఆయన రెండు పనులు పూర్తి చేయాల్సి ఉంది. పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి నిర్మాణాలను చేపట్టి తీరాలి. ఎందుకంటే ఈ రెండు ఆయన తన కలలు ప్రాజెక్టులుగా పదే పదే చెబుతూ వచ్చారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో పోలవరం ప్రాజెక్టును 70 శాతానికి పైగా పనులు పూర్తి చేశామని ఆయన అంటున్నారు. వైసీపీ ఐదేళ్ల హయాంలో రెండు శాతం పనులు కూడా పూర్తి చేయలేకపోయారంటున్నారు. కానీ తీరా చూస్తే పోలవరం పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. పనులు పూర్తి కావాలంటే అధికారులు నాలుగు సీజన్లు కావాలని చెబుతున్నారు. పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి మరీ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలి. ఇక అమరావతి నిర్మాణం కూడా అంత సులువు కాదు. ఎందుకంటే భవనాలు అయితే నిర్మించవచ్చు కానీ.. దానికి రాజధానికి కావాల్సిన హంగులన్నీ తీర్చిదిద్దాలంటే వేల కోట్లు అవసరమవుతాయి. ఇవన్నీ కావాలంటే కేంద్రం సహకారం అవసరం. అది ఎంత వరకూ సాధ్యమవుతుందో చెప్పలేం. ఎందుకంటే అక్కడ ఉన్నది మోదీ. ఉత్తర భారత రాష్ట్రాలను కాదని, ఏకపక్షంగా ఏపీకి నిధులు కుమ్మరిస్తారనుకోవడం అత్యాశే అవుతుంది. టీడీపీ మద్దతు పై కేంద్ర ప్రభుత్వం ఆధారపడి ఉన్నప్పటికీ చంద్రబాబు డిమాండ్ చేసే పరిస్థితుల్లో ఉండరు. ఎందుకంటే మరోసారి మోదీతో కయ్యానికి దిగే సాహసాన్ని ఆయన చేయకపోవచ్చు. రాష్ట్ర ప్రయోజనాలకే అయినా వరసగా ఇలా కూటమిలో చేరడం, వెళ్లడం పై ప్రజల్లోనూ ఒకరకమైన వ్యతిరేకత ఎదురవుతుందన్న భావన ఆయనలో సహజంగా ఉంటుంది. అందుకే చంద్రబాబు ఇప్పటికిప్పుడు సంపదను సృష్టించే మార్గాలు లేవు. ఇచ్చిన హామీలు కూడా అమలు పర్చాల్సిన సమయం దగ్గర పడుతుంది. ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు పర్చాలంటే లక్ష కోట్ల రూపాయలకు పైగానే నిధులు అవసరమవుతాయి. అలాగని అధికారంలోకి రాగానే పన్నుల భారాన్ని ప్రజలపై మోపలేని పరిస్థితి. అందుకే ఢిల్లీ వైపు చూడటం తప్ప ఇప్పుడు చంద్రబాబు వద్ద మరో ఆప్షన్ లేకుండా పోయింది. కేంద్రాన్ని ఒప్పించి, మెప్పించి నిధులు తెచ్చుకోగలిగితేనే కొంత వరకూ ఈ సమస్యల నుంచి ఆయన బయటపడతారు. అధికారంలోకి వచ్చి నెల మాత్రమే కావడంతో ఇప్పుడిప్పుడే పెద్దగా ప్రజలు కూడా పట్టించుకోరు. కానీ కాలం గడుస్తున్న కొద్దీ హామీలు అమలు చేయాలన్న వత్తిడిని చంద్రబాబు విపక్షాలు, జనం నుంచి ఎదుర్కొనక తప్పదు. అందుకే చంద్రబాబుకు ఈ ఏడాది మాత్రం పాలన కత్తిమీద సామే అవుతుందని మాత్రం చెప్పక తప్పదు.

## "కీలక" సంస్థల ఏర్పాటుకు దయాకర్ రెడ్డి స్థలాల పరిశీలన

**ఖమ్మం :** పాలేరు నియోజక వర్గ పరిపాలన సౌలభ్యం కోసం.... నాణ్యమైన విద్యను అతి తక్కువ ఖర్చు కే అందించేందుకు.... కులమత బేధాలు లేకుండా గురుకులాలు అన్ని ఒకే చోట ఉండేలా చొరవ చూపుతున్నారు పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.... ఇందులో భాగంగా మంత్రి సూచనల మేరకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను బుధవారం పరిశీలించారు. ఏసీపీ కార్యాలయం , రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర నియోజక వర్గ కార్యాలయాలు అన్ని ఒకే చోట ఉంటే పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రజలకు ఇబ్బందిలేకుండా ఉంటుందనే సదుద్దేశంతో ఖమ్మం రూరల్ మండలం తరుణి హాట్ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అతి తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన స్వామినారాయణ స్కూల్ యాజమాన్యానికి స్థలాన్ని ఇచ్చేందుకు శ్రీ సిటీ దగ్గర్లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఇందుకోసం తిరుమలాయపాలెం మండలంలోని మరో స్థలాన్ని కూడా పరిశీలించనున్నారు. అదేవిధంగా పొన్నెకల్ లో ఇంటిగ్రేటెడ్ గురులాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు అన్ని ఒకే చోట ఉండి కులమత బేధాలు అనేవి లేకుండా ఉంటాయనేది ప్రభుత్వసదాభిప్రాయం. వీలైనంత త్వరగా మంత్రి పొంగులేటి చొరవతో వీటిని ఫైనల్ చేసి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ ,శాఖమూరి రమేష్ , జొన్నల గడ్డ రవి, కొప్పుల చంద్ర శేఖర్, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# గంజాయి, డ్రగ్స్ నిర్మూలనే ప్రధాన ధ్యేయం

## శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలు నియంత్రణ

## సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి

## మహిళలకు, చిన్న పిల్లలకు భద్రత పెంపు

## ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఏఆర్ దామోదర్






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 17)

గంజాయి, డ్రగ్స్ నిర్మూలనే ప్రధాన ధ్యేయం అని ఎస్పీగా ఏఆర్ దామోదర్ అన్నారు. ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించి అనంతరం మీడియాతో ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలు నియంత్రణ, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. మహిళలు, చిన్న పిల్లలు భద్రతను పెంచనున్నట్లు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీని ఎఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్ )ఎస్ వి. శ్రీధర్ రావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, అన్ని సబ్ డివిజనల్ డిఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు మర్యాద పూర్వకంగా కలసి శు భాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, డీజీపీలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశం జిల్లాతో మంచి అనుబంధం ఉందని, ఒంగోలులో ప్రొబేషనరీ డిఎస్పీగా, విజయనగరం జిల్లా ఎస్పీగా, ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కాలేజీ ఎస్పీగా పనిచేశామన్నారు. జిల్లాలో శాంతి

4

# కనిగిరిలో టెన్షన్...టెన్షన్

## రెండు వర్గాల మధ్య వివాదం

## ఎమ్మెల్యే ఉగ్ర చొరవతో సమస్య పరిష్కారం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 17)

రెండు వర్గాల మధ్య ఏర్పడిన వివాదం కనిగిరిలో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న టెన్షన్‌తో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే బుధవారం మొహర్రం పండుగతో పాటు తొలి ఏకాదశి పండుగ జరుపుకున్నారు. ఒంగోలు బస్టాండ్ నుండి పీర్ల ఊరేగింపు జరుగుతున్న తరుణంలో బొడ్డు చావిడి వద్ద ఊరేగింపు విషయమై ఒక వర్గం అభ్యంతరం తెలిపింది.

4



# డ్రగ్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 17)

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో బుధవారం ఒంగోలులోని అద్దంకి బస్టాండ్ వద్ద యాంటీ డ్రగ్ అవేర్నెస్ క్యాంపియన్ వాహనాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రగ్ దొరకని రాష్ట్రంగా, డ్రగ్ దొరకని ఒంగోలుగా, డ్రగ్ దొరకని ప్రకాశంగా చూడడమే టిడిపి ప్రభుత్వం కోరుకుంటుందన్నారు. అందులో భాగంగానే ఒంగోలులో భాను వాహనాన్ని బహుకరించగ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వాహనాన్ని నడిపి అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొఠారి నాగేశ్వరరావు, దాయనేని ధర్మ, బండారు మదన్, తదితరులు పాల్గొన్నారు.

(తరువాయి 4లో...)




# రోడ్డు ప్రమాదంలో గాయపడిన శ్రావణిని పరామర్శించిన మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 17)

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కట్టా వారి పాలెం గ్రామానికి (తరువాయి 4లో...)

# మార్కాపురం ఎమ్మెల్యే కందులను పరామర్శించిన ఒంగోలు ఎంపి మాగుంట



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 17)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఈ మధ్యన శస్త్ర చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. బుధవారం సాయంత్రం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి జవహర్‌నగర్‌లోని కందుల నారాయణరెడ్డి నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు. అనంతరం ఆయన కందుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్ధిస్తున్న ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాగుంట వెంట తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట (తరువాయి 4లో...)

## డ్రగ్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన శ్రావణిని పరామర్శించిన మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి

చెందిన రావెళ్ల వెంకటరావు కుమార్తె రావెళ్ల శ్రావణిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పరామర్శించారు. ముద్దులూరు కొండపి రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వెంకట్రావు అక్కడికక్కడే మృతి చెందగా ఆయన కుమార్తె తీవ్రంగా గాయపడింది. విషయం తెలుసుకున్న మంత్రి హుటాహుటిన కిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి బాధితురాలిని పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రావణి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని మంత్రి వైద్యులకు సూచించారు.

# గంజాయి, డ్రగ్స్ నిర్మూలనే ప్రధాన ధ్యేయం

భద్రత పరిరక్షణ, నేరాల నియంత్రణ విషయంలో ఎటువంటి రాజీ పడేదిలేదని, రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా భావిస్తున్న గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అదే విధంగా గంజాయి అరికట్టుటకు తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని కోరారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాలు, చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్సహించినా శాంతి భద్రతలకు, ప్రజాశాంతికి విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తామని, సిబ్బంది సమస్యల పరిష్కారంలో ఎల్లవేళలా కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన సేవలు అందిం చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటానన్నారు. అందరి సహకారంతో జిల్లాను నేర రహితంగా నిలిపేందుకు, పోలీసులు సేవాభావంతో ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలు, నాయకులు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో సహాయ, సహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ కోరారు.




## కార్మిక వ్యతిరేక చర్యలకు మూడో రోజు దీక్షలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 17)

పొదిలి డిపోలో యాజమాన్యం చేస్తున్న కార్మిక వ్యతిరేక చర్యలకు మూడో రోజు నిరాహార దీక్షలు డిపో సెక్రటరీ పి.ఓబులేసు, యు ఎన్ రావు ఆధ్వర్యంలో నిరాహార దీక్షకు డిఎం దాస్ డ్రైవర్, పి.భీమయ్య డ్రైవర్‌కు కొండలు, మాజీ సిసిఎస్ డెలిగేట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, బి.సాంబశివరావు, సీనియర్ కండక్టర్ చేతుల మీదగా దండ వేసి నిరాహార దీక్షలో కూర్చోబెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ డిపోలో మూడేళ్ల నుంచి చార్జు వేయకుండా అధికారులు, కండక్టర్లను డ్రైవర్లను ఇబ్బందులను గురిచేస్తూ అశాంతి వాతావరణాన్ని డిపోలో కలుగ చేస్తున్నారన్నారు. ఎక్సెస్ పేరుపై కనిగిరి డిపోకు రిలీజింగ్ పై పంపిన డ్రైవర్లను వెంటనే మాతృ డిపోకి తెప్పించి లీవ్ పొజిషన్ కల్పించాలన్నారు. సకాలంలో ఉద్యోగులకు వార్షిక ఇంక్రిమెంట్లు కలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిస్పాచ్ మెకానిక్ కృష్ణ డ్రైవర్లపై పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకుని వెంటనే డిస్ప్యాచ్ మెకానిక్‌ను వెంటనే మార్చాలని తెలిపారు. అహర్నిషలు శ్రమ పడుతూ సంస్థకు ఆర్థిక వనరులు సమకూరుస్తున్న ఉద్యోగులను నిబంధనకు విరుద్ధంగా చిన్న చిన్న తప్పులకు ఆర్థిక నష్టం కల్పిస్తున్నారు. కానీ అక్రమ మస్టర్లు ఇచ్చి సంస్థకు ఆర్థిక నష్టం కల్పిస్తున్న ఎస్ టిఐ పై ఎటువంటి చర్యలు లేవన్నారు. ఏయంటి కార్యాలయంలో హెయిర్ బస్ లకు సంబంధించిన ఎస్సార్లు పోతే ఇప్పటి వరకు అధికారులు స్పందించలేదు. పై విషయాలపై ఆర్ఎం దృష్టికి తీసుకెళ్లిన సూపర్వైజర్లపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. మా సమస్యలు పరిష్కరించేంత వరకు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని తెలిపారు.

# కనిగిరిలో టెన్షన్...టెన్షన్





దీంతో అవతలి వర్గం ఒంగోలు బస్టాండ్ లో రాస్తారోకోకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తతంగా మారడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. రెండు వర్గాల మధ్య పోలీసులు పలు మార్లు చర్చలు జరిపినా ఫలితం లేకుండా పోయింది. పీర్ల ఊరేగింపు విషయమై కొంత మార్పు జరగా లని అవతలి వర్గం పట్టుబట్టింది. రెండు వర్గాల మధ్య ఏర్పడ్డ వివాదం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారి తీయడంతో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఇరు వర్గాలతో చర్చలు జరిపారు. హిందూ, ముస్లింలు కలిసిమెలిసి ఉండాలని, ఎవరి సాంప్రదాయ పద్ధతుల్లో వారు పండుగలు జరుపుకోవాలని సర్ది చెప్పారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర చొరవతో సమస్య పరిష్కారం కావడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. రెండు వర్గాల మధ్య వివాదం ఏర్పడడంతో పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. డిఎస్పీ రామరాజు ఆధ్వర్యంలో సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## నారాయణిదేవి అలంకారంలో అమ్మవారు

### గునుపూడి భాస్కర్ దంపతులచే తొలి ఏకాదశి పూజలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 17)



శ్రీ శ్రీ శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా అమ్మవారు నారాయణి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవస్థాన నిర్మాణ దాత గునుపూడి భాస్కర్ వీరి ధర్మపత్ని మాధవి, కుమారుడు చేతన్ బాబు చే అభిషేక, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను బ్రహ్మశ్రీ రమణాచార్యులు చే నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయిబాబా



దేవస్థాన అధ్యక్షులు కలువా సత్యనారాయణ, సామి రాజా, సోమిశెట్టి చిరంజీవి, యాదాల వెంకటేశ్వర్లు, ఇన్నమూరి నారాయణ, కొండవీటి సాంబశివరావు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## మార్కాపురం ఎమ్మెల్యే కందులను పరామర్శించిన ఒంగోలు ఎంపి మాగుంట



నారాయణబాబు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తాళ్ళపల్లి సత్యనారాయణ, బిజెపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## సాగర్ కుడి కాలువకు నీరు విడుదల



(షణ్ముఖ వెలుగు, మాచర్ల, జులై 17)

పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ కుడి కాలువ ద్వారా నాలుగు టీఎంసీలు విడుదలకు కృష్ణ బోర్డ్ త్రిసభ్య కమిటీ ఈ నెల 17వ తేదీ నుంచి రోజుకు 5.500 క్యూ సెక్యుల చొప్పున నీటిని విడుదల చేయాలని కృష్ణ బోర్డ్ సిఫార్సు చేసింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువకు తాగునీటిని ఇరిగేషన్ ఈఈ శ్రీహరి బుధవారం విడుదల చేశారు. సాగర్ కుడి కాలువ 5,7 గేట్ల ద్వారా 2000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. రోజుకు 5,500 క్యూసెక్కుల చొప్పున 9 రోజుల పాటు 4.5 టీఎంసీల నీటిని కుడి కాలువ ద్వారా విడుదల చేయనున్నారు. సాగర్ కుడి,కాలువకు నాలుగు టిఎంసీల నీటిని విడుదల చేసినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## కలెక్టర్ ఆదేశాల మేరకు ధరలు నియంత్రణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 17)

ధరల నియంత్రణలో భాగంగా దేశవాళీ కందిపప్పు ధర కేజీ ఒక్కింటికి రూ.160 (ప్రస్తుత మార్కెట్ ధర 181.00) నాణ్యమైన స్టీమ్ రైస్ (బిపిటి రకం) కేజీ రూ.49 (ప్రస్తుత మార్కెట్ ధర రూ.55.85) చొప్పున, రా రైస్ కేజీ రూ.48 (ప్రస్తుత మార్కెట్ ధర రూ.52.40) చొప్పున వినియోగదారులకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా అందించేందుకు కలెక్టరు (పౌరసరఫరాలు), నెల్లూరు జిల్లా వారు ఆదేశించి ఉన్నారు. అందులో భాగంగా ఈ నెల 17వ తేదీ నుంచి ఉలవపాడు గ్రామంలోని హెడ్ క్వార్టర్‌లో ఓం సాయి జనరల్ స్టోర్, అంబేద్కర్ బొమ్మ వెనుక వైపున, కృష్ణా నగర్ నందలి వినియోగదారుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. పైన తెలిపిన ధరలకు అందుబాటులో ఉంచబడుతుందన్నారు. వినియోగదారులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

# సిఐటియు ప్రకాశం జిల్లా నాయకత్వానికి శిక్షణ తరగతులు పొదిలిలో ప్రారంభం




(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 17)

సిఐటియు ప్రకాశం జిల్లా నాయకత్వానికి శిక్షణ తరగతులు ఈ నెల 17, 18వ తేదీలలో పొదిలిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా సిఐటియు జెండాను రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు ఆవిష్కరించారు. "వర్తమాన పరిస్థితుల్లో మన కర్తవ్యం" అంశం మీద కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలో పెట్టుబడి దారులు దోపిడీ రోజురోజుకి పెరుగుతుందన్నారు. అందుకు వ్యతిరేకంగా అనేక దేశాలలో కార్మిక వర్గం ప్రతిఘటన పెరిగిందన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం ఇతరుల మద్దతుతో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిందని, మోడీ ప్రభుత్వం విధానాలపై సిఐటియు, రైతాంగ, కార్మికులు పోరాటాల ద్వారా సొంతంగా అధికారంలో రాకుండా ఇతరుల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా జరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడే తన పాత విధానాలనే వేగంగా అమలు చేయడానికి పూనుకుంటుందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ అమలు, రవాణా రంగంలో కార్మికులకు నష్టం చేసేటటువంటి మూడు క్రిమినల్ న్యాయ చట్టాలను తీసుకువచ్చాడని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలు కట్టబట్టే ప్రయత్నం చేస్తా ఉన్నారని వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం రైతాంగం ఐక్యమై పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందనిఅన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వము కార్మిక పోరాటాలపై నిరంకుశంగా వ్యవహరించిందని, కనీసం ప్రజాసంఘాలతో మాట్లాడటానికి కూడా నిరాకరించారని అందుకే ప్రజలు ఓడించారని, ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా నిరంకుశ పోకడలకు పోకుండా కార్మిక సమస్యలపై సంఘాలతో చర్చించి పరిష్కారం చేయాలని, చిరుద్యోగులపై మధ్యాహ్న భోజన కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్స్, వీఓఏలపై తొలగింపులు బెదిరింపులు ఆపాలన్నారు. కార్మిక సమస్యలపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. శిక్షణ తరగతులు ప్రిన్సిపాల్‌గా సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు వ్యవహరించగా జిల్లాప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి వివిధ రంగాల నాయకులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి సిఐటియు రంగాల నాయకులు శిక్షణ తరగతులలో పాల్గొన్నారు.



## బారాషాహిద్ దర్గా వద్ద భక్తులకు సౌకర్యాలు

### జిల్లా జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 17)

బారాషాహిద్ దర్గా వద్ద భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించామని జిల్లా జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ చెప్పారు. బుధవారం స్థానిక బారా షాహిద్ వద్ద రొట్టెల పండుగ సందర్భంగా జాయింట్ కలెక్టర్ స్నానల ఘాట్‌లను ,టాయిలెట్స్, పోలీసు కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ బారా షాహిద్ దర్గా వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. దర్గా ప్రాంగణంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమీషనర్ శర్మద, సుపరిండెంట్ ఇంజనీర్ సంపత్ కుమార్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ రమణయ్య, సిటీ ప్లానర్ దేవ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ బైక్‌ను ఢీకొన్న టిప్పర్

### ప్రమాదంలో బైక్ పై ఉన్న తండ్రి మృతి, కుమార్తెకు తీవ్ర గాయాలు

### మృతుడు నేతివారిపాలెం గ్రామానికి చెందిన వారుగా గుర్తింపు



(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, జులై 17)

ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం మద్దులూరు గ్రామం సమీపంలో ఉన్న మున్నంగి రొయ్యల ఫ్యాక్టరీ వద్ద మోటార్ బైకును టిప్పర్ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఒంగోలు నుంచి కొండపి మండలం నేతివారిపాలెం గ్రామానికి చెందిన తండ్రి రావెళ్ల వెంకటరావు సంఘటన స్థలంలో మృతి చెందాడు. బైక్‌పై ఉన్న మృతుడి కుమార్తెకు కాళ్లు నుజ్జు



నుజ్జు అయ్యి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆమెను చికిత్స నిమిత్తం ఒంగోలు హాస్పిటల్ కి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉన్నది.

## ఎంపీ మాగుంటను కలిసిన జనసేన పార్టీ ఇన్‌చార్జి ఇమ్మడి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 17)

మార్కాపురం పట్టణం నందు ఎన్డీఏ కూటమి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, విజయరావు, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే జనార్ధన్














(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 17)

ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా ఏఆర్ దామోదర్, బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు మర్యాదకపూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీని కలిసిన వారిలో మాజీ సూపర్ బజార్ చైర్మన్ తాత ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## రొట్టెల పండుగ పర్యవేక్షణలో అదనపు కమిషనర్ శర్మద



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 17)

బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగ నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులను అదనపు కమిషనర్ శర్మద సూచించారు. రొట్టెల పండుగ ప్రాంగణాన్ని ఆమె బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శర్మద మాట్లాడుతూ నేటి నుంచి ఐదు రోజుల పాటు పండుగ జరిగే దర్గా ప్రాంగణంలో మంచినీటి సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ, టాయిలెట్లు, రిసెప్షన్ సెంటర్, సి.సి కెమెరాలు, పార్కింగ్, మైక్ అనౌన్స్మెంట్, ఘాట్ ప్రాంతంలో షవర్లు, రొట్టెలు మార్చుకునే ఘాట్ ప్రాంగణంలో వసతులను పరిశీలించి అధికారులకు వివిధ సూచనలు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# నగరానికి కొత్త మార్కెట్లు రావడం మంచి పరిణామం

## ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 17)

నగరానికి ధీటుగా కొత్త కొత్త మార్కెట్లు రావడం ప్రజలకు అందుబాటులో సరైన ధరలలో అన్ని ఒకేచోట లభించటం మంచి పరిణామం అని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. నగరంలోని మంగమూరు డొంక 37వ డివిజన్ పరిధిలో ఉషోదయ సూపర్ మార్కెట్ 31వ నూతన బ్రాంచ్‌నీ వారు ప్రారంభించి మాట్లాడారు. అన్ని వస్తువులు ప్రజలకు ఒకే చోట



లభించటం అందులో సబ్సిడీతో కూడిన వస్తువులు ఉండటం అనేది నేడు మార్కెట్లో లభిస్తున్నాయి అని అన్నారు. ప్రజలు షాపింగ్ మాల్స్‌లో ప్రోత్సహిస్తూ వ్యాపార అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. నాణ్యమైన వస్తువులను ఉషోదయ సూపర్ మార్కెట్



ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగిందని మేనేజ్మెంట్ డైరెక్టర్ మన్యం యుగంధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు షేక్ రియాజ్, టిడిపి నాయకులు బత్తిన ఘనస్యం, తాతా ప్రసాద్, ప్రముఖులు పాల్గొన్నారు.

# దళిత ఉద్యమ దిక్సూచి కారంచేడు




## అంటరానితనం ఆర్థిక అణిచివేతగా మారింది
## దళితులు అప్రమత్తంగా, ఐక్యంగా ఉండాలి
## దళిత నేత నీలం నాగేంద్ర

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 17)

కారంచేడు నరమేధం దళిత ఉద్యమానికి దిక్సూచి అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. ఒంగోలులోని తన కార్యాలయంలో బుధవారం కారంచేడు మారణకాండ 39వ స్మారక కార్యక్రమంలో మృతులకు నాగేంద్ర నివాళి అర్పించారు. అనంతరం నాగేంద్ర మాట్లాడుతూ కారంచేడు ఉద్యమానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. వందేళ్ల తర్వాత కూడా కారంచేడు మృతవీరులను దేశవ్యాప్తంగా దళితులు స్మరించు కుంటారన్నారు. కారంచేడుకు ముందూ – కారంచేడు తర్వాత ... భారతదేశంలో అనేక చోట్ల దళితుల్ని కిరాతకంగా హత్య చేశారన్నారు. బీహార్, తమిళనాడు రాష్ట్రాల్లో జరిగిన మారణకాండలు, ఘటనలుగా మిగిలి పోయాయే తప్ప, ఉద్యమంగా రూపం తీసుకోలేదన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూడా కారంచేడు తర్వాత జరిగిన వేంపెంట, లక్షింపేట మారణ కాండలపై నడిచిన ఉద్యమాలు రాష్ట్రస్థాయికే పరిమితమ య్యాయన్నారు. కారంచేడు ఉద్యమం దేశ వ్యాప్తంగా మద్దతు కూడగట్టుకున్న ఉద్యమం అన్నారు. కారంచేడు చుట్టుపక్కల బలమైన ఎస్సీ పాలేలు ఉండటం, కారంచేడు, చీరాలకు దగ్గరగా ఉండటం, చీరాలలో రైల్వే స్టేషన్ ఉండటం, చీరాల, చుట్టుపక్కల గ్రామాల మాలలు స్థానికంగా అండగా నిలవడం, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండటం, దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రతిపక్షంగా ఉండటం, అప్పటి వరకు కులాన్ని గుర్తించడానికి ఇష్టపడని నక్సలైట్లు కులాన్ని గుర్తించటం, వర్గం కొమ్మన కూర్చున్న కమ్యూనిస్టులు కులాన్ని అంగీకరించటం, ఆత్మగౌరవం కోసం వేలాదిమంది ఎస్సీ యువత చదువుల్ని, వృత్తుల్ని వదులుకొని దళిత మహాసభ ఉద్యమంలోకి రావడం, కులం చెప్పుకోవడానికి ఇబ్బంది పడే ఎస్సీ,ఎస్టీ బీసీలు కారంచేడు ఘటన జరిగాక కులం చెప్పుకోవడమే ఆత్మగౌరవమని భావించడం, కారంచేడు నరమేధానికి ప్రతీకారంగా, మావోయిస్టు పార్టీ ముఖ్యమంత్రి వియ్యంకుడ్ని ఆయన ఇంటికి వెళ్లి మరీ కాల్చి చంపటం ... వంటి అనేక ప్రత్యేకతలు, అనుకూలతలు కారంచేడును దళిత ఉద్యమాలకు దిక్సూచిగా మార్చాయన్నారు. కారంచేడు, చుండూరు తరువాత అగ్రవర్ణ బూర్జువా పార్టీలు దళితుల పట్ల తమ పంథాను, అజెండాను మార్చుకున్నాయన్నారు. గతంలో భౌతిక దాడులు ఎక్కువగా జరిగేవని, నేడు అంటరానితనం, వివక్ష స్థానంలో ఆర్థిక అణచివేత కొనసాగుతుం దన్నారు. రాష్ట్రంలో ప్రకృతి సంపద మీద అగ్రకులాల అజమాయిషీ పెరిగిందన్నారు. దళితుల భూమి అగ్ర కులాల చేతుల్లోకి నిరాటంకంగా వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవోలను జారీ చేసిందన్నారు. ఇందిరమ్మ టైంలో ఎస్సీ, ఎస్టీలకు 5 సెంట్లు ఇంటి స్థలానికి ఇస్తే, వందల ఎకరాల్లో ప్యాలెస్లు కట్టుకున్న అగ్రకుల పాలకులు ఎస్సీ ఎస్టీల ఇంటి స్థలాన్ని ఒక్క సెంటుకు పరిమితం చేశారన్నారు. భూమి కొనుగోలు పథకం నిలిపి వేశారన్నారు. సబ్సిడీ రుణాలను ఇవ్వటం లేదన్నారు. స్వయం ఉపాధి పథకాలను నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే ఇచ్చే బీమా డబ్బులకు కూడా అడ్డమైన ఆంక్షల్ని, అడ్డగోలు నిబంధనల్ని పెట్టారన్నారు. రాష్ట్రంలో దళితులకు స్మశాన భూములు కూడా లేని గ్రామాలు 70 శాతం పైనే ఉన్నాయన్నారు. అగ్ర కులాలకు ఓట్లు వేయాలి కాబట్టి, జైల్లో ఖైదీలకు మల్లే, ఎస్సీ ఎస్టీ బీసీలు బ్రతకడం కోసం టయానికి అంత టిఫిన్, ఇంత భోజనం పెడుతున్నట్టుగా, సంక్షేమ పథకాల పేరుతో ప్రజల్ని లబ్ధిదారులుగా మార్చారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నీరు గార్చాలని, ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు తొలగించాలని, ఎస్సీ ఎస్టీలకు సామాజిక భద్రత ఇచ్చిన రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని ప్రయత్నించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. అణగారిన కులాల రక్షణ, సంక్షేమం కోసం కట్టుబడిన రాజ్యాంగాన్ని, అగ్రవర్ణాలను అభివృద్ధి చేసుకునేందుకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కోసం సవరణ చేసుకున్నారన్నారు. కొన్ని దశాబ్దాల పాటు 50 శాతం రిజర్వేషన్లు మించకూడదని మభ్యపెట్టి, 10 శాతం రిజర్వేషన్లను తమ కులాలకు అగ్రవర్ణ పాలకులు కట్టబెట్టుకున్నారన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో దళిత వ్యతిరేక చర్యలు ఇన్నేసి జరుగుతున్నా, దళితులు అంబేద్కర్ ఆశించిన స్థాయిలో ప్రశ్నించడం లేదన్నారు. దళితుల మనుగడ కోసం ఆత్మగౌరవ ప్రతిఘటన పోరాటాలు అనివార్యమని, రాజ్యాంగ హక్కుల్ని కాపాడుకోవడానికి దళితులు ఐక్యంగా, అప్రమత్తంగా ఉండాలని నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కాకుమాను రవి, ఎరమాల శ్రీను, వరకుమార్, బొనిగల యోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బేస్తవారిపేటలో ఘనంగా పీర్ల పండుగ



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జులై 17)

త్యాగానికి ప్రతీక మొహారం పండుగ. ఇస్లాం మత ధర్మ సంస్థాపన కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరులు చేసిన త్యాగానికి గుర్తుగా మొహారం పండుగ జరుపుకుంటారు. విచిత్ర వేషధారణలు, వ్యాపారుల అంగళ్లతో వేలాదిమంది గ్రామస్థుల తో ఎంతో వైభవంగా జరిగే పీర్ల పండుగ నేడు వెలవెలబోతోంది. ఏ యేటి కాయేడు పీర్ల పండుగ నామమాత్రంగా జరుగుతుంది. ఆదివారం చిన్న సరిగెత్తు, సోమవారం సందురోజు, మంగళవారం పెద్దసరిగెత్తు, బుధవారం పీర్ల ఊరేగింపు,జల్దీ చేశారు. చిన్నసరిగెత్తు,పెద్ద సరిగెత్తులలో రాత్రిళ్లు గ్రామస్తులు విచిత్ర వేషధారణలతో పీర్ల గుండం చుట్టూ తిరిగి, పీర్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం పాపాయి పల్లెగ్రామంలోని పీర్ల చావిడి నుంచి పీర్ల ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్థుల విచిత్ర వేషా ధారణలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం పీర్లను నీళ్లలో జల్దీ చేశారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేయాలి

## నెల్లూరు రూరల్ డివిజన్, మండల నాయకులతో జనసేన పార్టీ కోర్ కమిటీ సమావేశం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 17)

గోమతి నగర్ నెల్లూరులో ఏర్పాటు చేసిన నెల్లూరు జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సూచనలతో జాతీయ మీడియా ప్రతినిధి, జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో ఏర్పడిన కోర్ కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్‌కు సంబంధించిన 26 డివిజన్, నెల్లూరు రూరల్ మండల నాయకులు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో జిల్లా కేంద్రంగా ప్రతి పల్లెలోనూ, డివిజన్లలో జనసేన చేపట్టనున్న క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేయాలని, జిల్లా కార్యాలయం నందు ఎల్లవేళలా జనసేన నాయకులు కొణిదెల నాగబాబు ప్రియమిత్రుడు జమీర్ కార్యాలయం ఇన్చార్జిగా అందుబాటులో ఉంటారని, ఎవరైనా ఎప్పుడైనా ఇక్కడికి వచ్చి సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యాలయం ఇంచార్జ్ జమీర్,కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్, కృష్ణారెడ్డి,రవి, నాగరత్నం యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, కాకు మురళీ రెడ్డి, చదలవాడ రాజేష్, శ్రీరామ్, శ్రీపతి రాము, సిటీ డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దళిత గిరిజన కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న బిజెపి నాయకులు




(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జులై 17)

## ఆ కాలనీలో ప్రధాన సమస్య తాగునీటి సమస్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం పేట బిజెపి నాయకులు

మండలంలోని గుడిపాడు పంచాయతీలో దళిత గిరిజన కాలనీలల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలు అయిన ఉజ్వల ఉచిత గ్యాస్ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు లేని అర్హులైన పేద ప్రజలను గుర్తించి లబ్ది చేకూర్చే విధంగా కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్ పేట మండల బీజేపీ నాయకులు ఆ కాలనీల్లో ప్రధాన నీటి ఎద్దడి సమస్యను గుర్తించారు. కాలనీ వాసుల ప్రధాన సమస్య తాగునీటి సమస్య, దాదాపు 2 కిలోమీటర్లు నడక ద్వారా వెళ్ళి వాగులో చలమలు లోడి తాగునీరు తెచ్చుకోవడం చాలా ఇబ్బందిగా ఉందని వారు పేర్కొన్నారు. ఫ్లోరైడ్ కారణంగా ఇబ్బందులు పడుతున్న పేద ప్రజల సమస్య తీర్చే విధంగా అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెంచులు రెడ్డి, ఉపాధ్యక్షులు సిరిగిరి మహేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నీలం వీరబ్రంహం, యువజనమోర్చా అధ్యక్షులు జాజుల సురేష్ యాదవ్, మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ మస్తాన్ వలి, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు. బిజెపి మండల అధ్యక్షులు చెంచులు రెడ్డి మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్నా పేద ప్రజలకు పథకాలు అందడం లేదని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ది చేకూర్చడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.




# ఆదోని అవోపాచే అంతర్జాతీయ న్యాయ దినోత్సవ సంబరాలు



(షణ్ముఖ వెలుగు, ఆదోని, జులై 17)

ఆర్యవైశ్య అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్, (అవోపా) ఆదోని వారిచే "ప్రపంచ న్యాయ దినోత్సవ" వేడుకలు. "లాయర్స్ డే" సందర్భంగా ఆదోని పట్టణంలోని ప్రముఖ ఆర్యవైశ్య న్యాయవాదులు టి రవీంద్రను, టీజీ బాల త్రివేణిని, చిన్న ఈరన్నను సన్మానించామని, న్యాయవాదుల ద్వారా సమాజానికి ఎన్నో అవసరమైన న్యాయపరమైన ఇబ్బందులు పరిష్కారమవుతాయని ఆదోని పట్టణ అవోపా అధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్ష కార్యదర్శులు పంకదారు శ్రీనాథ్ గుప్తా, నాయకంటి రఘు, కోశాధికారి యాదగిరి వెంకటేశ్వర్లు సభ్యులు ప్రసాద్ రావు, అవోపా మహిళా విభాగ్ కార్యదర్శి వంకదారు మమతా శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ వరదరాజుల స్వామికి ప్రత్యేక పూజలు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 17)

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు బుధవారం ఉదయం అల్లూరు మండలం నార్త్ మోపూరు గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ వరదరాజులస్వామివారి దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.

# ప్రమాణాలు పాటించకుంటే దుకాణాల మూసివేత తప్పదు

## ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 17)

బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగలో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలలో తప్పనిసరిగా ప్రమాణాలు పాటించాలని, అనారోగ్యకర విధానాలను పాటిస్తే దుకాణాలను మూసివేయిస్తామని నగర పాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకట రమణ హెచ్చరించారు. పర్యవేక్షణలో భాగంగా బుధవారం వివిధ ఆహార స్టాల్స్‌ను డాక్టర్ తనిఖీ చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని నాలుగు హెూటళ్లను డాక్టర్ మూసి వేయించారు. రొట్టెల పండుగలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పిస్తూ నిరంతరం పర్యవేక్షిస్తున్నామని డాక్టర్ వెంకట రమణ వెల్లడించారు.

# ఘనంగా పీర్ల మిలాకత్ వేడుకలు

## మంత్రి ఆనం మూడు రోజుల పర్యటన



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 17)

రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ నెల 18,19,20 తేదీలలో జిల్లాలో పలు కార్య క్రమాలలో పాల్గొంటారు. గురువారం ఉదయం స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు నగరంలోని బారా షహీద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగలో పాల్గొని, దర్గాను సందర్శించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు. ఈ నెల 19న రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరుక్, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణతో కలిసి స్థానిక కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారు. సాయంత్రం బారాషహీద్ దర్గాను సందర్శిస్తారు. 20వ తేదీ ఉదయం 9 గంటలకు సోమశిల జలాశయాన్ని సందర్శించి అప్రాన్ పనులను మంత్రి ఆనం పరిశీలిస్తారు. అనంతరం విజయవాడ బయలుదేరి వెళతారు.

## మొహర్రం వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, పామూరు, జులై 17)

మొహర్రం సందర్భంగా పామూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గూగుడు కుళాయి టోపీ పీరవాలి దర్గాలో ప్రతేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ రియల్ఎస్టేట్ వ్యాపారి ఆకుపాటి రమణయ్య పాల్గొన్నారు. ఆయన వెంట రసూల్, నారాయణ, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్పీ సిఐలు









(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 17)

నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఏ ఆర్ దామోదర్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం సాయంత్రం మార్కాపురం డిఎస్పీ బాల సుందరరావు, మార్కాపురం సిఐ ఆవుల వెంకటేశ్వర్లు, గిద్దలూరు సిఐ సోమయ్యలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పూల మొక్కలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



### మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో పట్టణ పురవీధుల్లో తిరిగిన పీర్లు

### పీర్లకు నీళ్లు పోసి, టెంకాయలు కొట్టి మొక్కులు తీసుకున్న భక్తులు







(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 17)

స్థానిక అమ్మవారిశాల వద్ద సలాం అందుకున్న పడమటి పాలెం, తూర్పు పాలెం, విశ్వనాథపురం పీర్లు. ఈ సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పొదిలి, కొనకనమిట్ల ఎస్ఐలు జి కోటయ్య, మాధవరావులు తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

### విశేష పూజలు నిర్వహించిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు







(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జులై 17)

ఆషాఢ మాసం తొలి ఏకాదశి సందర్భంగా చిమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో స్వామి వారికి తొలి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు హరిహర క్షేత్రంలో వేంచేసి ఉన్న సర్వ దేవతలకు విశేష పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.శ్రీవారి ఆలయ అర్చకులు హరి కుమారా చార్యులు ఆధ్వర్యంలో క్షేత్రంలో పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాత కాలంలో సుప్రభాత సేవ, విశేష అర్చనలు,సామూహిక విష్ణు సహస్ర పారాయణం నిర్వహించి స్వామి వారిని విశేష పూలతో అలంకరించారు. భక్తులచే సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బందితో కలసి శిద్దా రాఘవరావుకి స్వామి వారి శేష వస్త్రాలు,తీర్థ ప్రసాదాలతో వేద ఆశీర్వాదాలు అందచేసారు. మద్ది వెంకట్రావు, రాజ్య లక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు అందచేసారు.

## ఘనంగా మొహరం వేడుకలు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 17)

అన్ని మతాలకు అతీతమైన మొహరం పండుగ వేడుకలు మండలంలోని తుమ్మలచెరువు, తర్లు పాడు, చెన్నారెడ్డిపల్లి, కలుజువ్వలపాడు, గొల్లపల్లి, పోతలపాడు, గానుగపెంట తదితర గ్రామాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను తిలకించేందుకు, మొక్కు బడులు తీర్చుకునేందుకు సుదూర ప్రాంతం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పశ్చిమ ప్రాంతమైన తర్లుపాడు మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో వేంచేసి ఉన్న హజరత్ ఖాసీం స్వాములకు ఒక ప్రత్యేకత ఉంది. ఈ స్వాముల వద్ద అపారమైన మహిమలు ఉండడంతో గుంటూరు, విజయవాడ, నంద్యాల, కనిగిరి, నెల్లూరు, కర్నూలు, హైదరాబాద్, నరసరావుపేట తదితర ప్రాంతం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ సందర్భంగా దర్గాలను మిరుమిట్లు గొల్పే విద్యుత్తు అలంకరణలతో, వివిధ రకాల వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలను కూడా కల్పించి ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడమే ఆలయ నిర్వాహకుల బాధ్యత. దీంతో సుధూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలతోపాటు, పరిసర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొహరం వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. పీర్లను గ్రామ చావిడిల నుంచి ఊరేగింపుగా గ్రామ శివారులో ఉన్న ఈద్ గల వద్దకు రాత్రి 7 గంటలకు చేరుకుంటారు. అక్కడ కాశీం స్వాములను జల్దిలో కలుపుకుని అక్కడ నుండి తిరిగి ముస్లిం సోదరులందరూ అల్లాను కొలుచుకుంటూ నినాదాలు చేసుకుంటూ గ్రామ చావడిలో భద్రపరుస్తారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆలయ నిర్వాహకులు గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ, ఎస్ఐ










(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 17)

నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఏ ఆర్ దామోదర్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం సాయంత్రం దర్శి డిఎస్పీ అశోక్‌వర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పొదిలి సిఐ మల్లిఖార్జున, పొదిలి, కొనకనమిట్ల ఎస్ఐలు జి కోటయ్య, మాధవరావులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెంచలకోన ఆలయాన్ని సందర్శించిన వైసీపీ ఇన్చార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 17)

కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రముఖ పుణ్యక్షేత్రం పెంచలకోన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. కనిగిరి నియోజకవర్గ ప్రజలకు సుఖశాంతులు అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని స్వామి వారిని వేడుకున్నట్లు వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం ఏడుకొండలు రెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా చేస్తే ఈ సమస్యలన్నీ దూరం..









ప్రతిరోజూ యోగా చేస్తే శరీరానికి, మనసుకి చాలా మంచిది. ఇది శరీరాన్ని బలంగా చేయడమే కాకుండా చాలా సమస్యల్ని దూరం చేస్తాయి. యోగాతో మనసుకి ఆనందం కలుగుతుంది. ఇది శరీరాన్ని బలంగా చేయడమే కాకుండా అనేక సమస్యల్ని దూరం చేస్తుంది. అయితే, కొందరు సరైన విధంగా చేయకుండా కొన్ని తప్పులు చేస్తుంటారు. ఆ తప్పులు ఏంటి, యోగాతో కలిగే లాభాలేంటో తెలుసుకుందాం.

**హైబీపి..**హైబీపి కారణంగా చాలా సమస్యలొస్తున్నాయి. యోగా హైబీపిని తగ్గిస్తుంది. యోగా, మెడిటేషన్ చేయడం వల్ల ఈ సమస్యని తగ్గించుకోవచ్చు. దీనికోసం పశ్చిమోత్తాసనం, శవాసన, ప్రాణాయామం, అధోముఖ స్వనాశనాలు చేయొచ్చు.

**షుగర్..**షుగర్‌కి ట్రీట్‌మెంట్ లేదు. కానీ, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం ద్వారా సమస్యని తగ్గించుకోవచ్చు. రక్తంలో చక్కెరని తగ్గించుకునేందుకు కపాలాభాతి, ధనురాసనం, చక్రాసనంలు హెల్ప్ చేస్తాయి.

**యోగాతో ఆరోగ్యం??**

**ఆస్తమా..**

ఆస్తమా ఉన్నవారికి యోగా మంచి ట్రీట్‌మెంట్. యోగాతో శ్వాస సమస్య తగ్గుతుంది. ఇన్‌హేలర్ కూడా తగ్గిస్తుంది. ఊపిరితిత్తులకి స్వచ్ఛమైన గాలి సరఫరా చేయడానికి యోగా హెల్ప్ చేస్తుంది. ఇది శ్వాసలోపం నుండి ఉపశమనం పొందుతుంది. ఉబ్బం, శ్వాస సమస్యల్ని నివారించడానికి ప్రాణాయామం, ధనురాసనంలు ప్రయోజనకరంగా ఉంటాయి.

**ఊబకాయం..**యోగా చేస్తే ఊబకాయం వంటి సమస్యలు దూరమవుతాయి. యోగా చేస్తే బరువు తగ్గుతారు. స్థూలకాయాన్ని తగ్గించుకోవడానికి తాడాసనా, త్రికోణాసనం, పాదహాసనం, పార్శ్వకోనాసనం చేయడం మంచిది.

**మైగ్రేన్..**బ్రెయిన్‌లో రక్తప్రసరణ సరిగా లేకుంటే మైగ్రేన్ సమస్య వస్తుంది. ఇది తీవ్ర తలనొప్పి. యోగా సాయంతో బ్రెయిన్‌కి రక్తం ఈజీగా చేరుతుంది. దీంతో మైండ్ ఫ్రెష్‌గా మారుతుంది. మైగ్రేన్‌లో శీర్షాసన చేయడం మంచిది. ఇది కాకుండా ఉత్తరాసనం, బాలాసనం, శవాసనాల నుండి కూడా ప్రయోజనం పొందొచ్చు.

యోగా చేసేటప్పుడు చేయకూడని తప్పులు..

ఖాళీ కడుపుతో చేయొద్దు. దీని వల్ల సమస్యలు తలెత్తుతాయి.

యోగా చేస్తున్నప్పుడు బ్రీథింగ్ టెక్నిక్ తప్పుగా పాటించకూడదు. లేదంటే సమస్యలు పెరిగే అవకాశం ఉంది.

యోగా చేసేటప్పుడు టైట్‌గా ఉండే బట్టలు వేసుకోవద్దు.

యోగా చేసేటప్పుడు మ్యాట్‌పై చేయాలి. దానిని ఎప్పటికప్పుడు మ్యాట్ చేయాలి.

తప్పుగా యోగాసనాలు చేస్తే చాలా సమస్యలొస్తాయి.

నిపుణుల సలహాతోనే యోగాసనాలు సెలక్ట్ చేసుకోవాలి.

యోగా చేసినప్పుడు సరిలేని పోశ్చర్ కారణంగా ఇబ్బందులు పడతారు. కాబట్టి ప్రారంభంలో యోగాని యోగా నిపుణుల పర్యవేక్షణలో మాత్రమే చేయాలి.

# పల్లీలు, నువ్వులని ఇలా తీసుకుంటే వెన్నునొప్పి దూరమై జుట్టు పొడుగ్గా పెరుగుతుంది.

వర్షాకాలంలో చాలా ఆరోగ్య సమస్యలొస్తాయి. వీటన్నింటిని దూరం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. లేకుంటే ఆరోగ్య సమస్యలొస్తాయి. అలా కాకుండా ఉండాలంటే కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. అలాంటి ఇంటి చిట్కాల్లో ఓ పౌడర్ హెల్ప్ చేస్తుంది. మరి ఆ పౌడర్‌ని ఎలా తయారు చేయాలో తెలుసుకోండి.

**కావాల్సిన పదార్థాలు..**

**పల్లీలు, నవారారైస్ , కొబ్బరి , నువ్వులు బెల్లం?**

**పొడవాటి జుట్టుకోసం ఆయిల్..??**





**నవారా రైస్..** వీటినే రెడ్ రైస్ అంటారు. నవరా వరిలో ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి. ఆయుర్వేదంలో వీటిని ఔషధంగా వాడతారు. ఇందులో కాల్షియం, విటమిన్ బి పుష్కలంగా ఉన్నాయి.

**బెల్లం..**చక్కెరతో పోలిస్తే బెల్లం హెల్దీ స్వీటెనర్. వర్షాకాలం, చలికాలంలో తీసుకోవడం వల్ల శరీరం వెచ్చగా ఉంటుంది. బెల్లంలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. దీంతో పాటు యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. పోషకాలు పుష్కలంగా ఉండడం వల్ల ఇమ్యూనిటీ పెరిగి ఇన్ఫెక్షన్స్‌తో పోరాడుతుంది. దీనిని తీసుకోవడం వల్ల త్వరగా జీర్ణమవుతుంది. దీనిని తిన్న వెంటనే శక్తి లభిస్తుంది.**నువ్వులు..** నువ్వుల్లో ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి. నువ్వుల్లో ఒమేగా 6, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, ఐరన్, విటమిన్స్ బి, ఇ లు ఉన్నాయి. వీటితో పాటు కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలని బలంగా చేస్తుంది. కాబట్టి, వెన్నునొప్పి, కీళ్ళనొప్పులు దూరమవుతాయి. ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా మంచిది. ఆర్థరైటిస్ వంటి సమస్యలు దూరమవుతాయి. ఇందులో కాల్షియం, జింక్, కాపర్ పుష్కలంగా ఉన్నాయి. దీని వల్ల రుమాటిజం వంటి సమస్యలు దూరమవుతాయి. మెనోపాజ్ తర్వాత ఎముకలు అరిగిపోవడం వంటి సమస్యలు వస్తాయి. వీటిని దూరం చేసేందుకు నువ్వులు మంచివి.

**పల్లీలు..**పల్లీల్లో ప్రోటీన్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ పల్లీల్లో మోనో పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలని అందిస్తాయి. ఇందులో విటమిన్స్ ఇ, బి1, బి3, బి9, మెగ్నీషియం, ఫాస్పరస్, కాపర్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రెస్వెరాట్రాల్, ఫినోలిక్ ఆమ్లాలు, ఫ్లేవనాయిడ్స్, అర్జినైన్, ఫైటోస్టెరాల్స్ వంటి పోషకాలు ఉన్నాయి.

**ఎలా తయారు చేయాలి..**ముందుగా బియ్యాన్ని వేయించాలి. నువ్వులని వేయించాలి. వీటన్నింటిని మిక్సీ జార్‌లో వేయాలి. ఇందులో తీపి కోసం బెల్లం, కొబ్బరి కూడా వేసి పొడిలా చేయాలి. దీనిని రోజుకి ఓ స్పూన్ పరిమాణంలో తీసుకుంటే వర్షాకాలం, చలికాలంలో వచ్చేసమస్యల్ని దూరం చేసుకోవచ్చు. మరీ ముఖ్యంగా, ఈ సమయంలో వచ్చే వెన్నునొప్పి వలంటి సమస్యల్ని దూరం చేసుకోవడంతో పాటు జుట్టు రాలే సమస్యల్ని కూడా తగ్గించుకోవచ్చు.


# ఓట్స్‌ని ఇలా తింటేనే బరువు తగ్గుతారు



ప్రజెంట్ అందుబాటులో ఉన్న ఫుడ్స్‌లో ఓట్స్ ఒకటి. వీటిని ఎవరైనా తినొచ్చు. ఊబకాయం నేటి కాలంలో ముఖ్య సమస్య. బరువు తగ్గడానికి ఓట్స్ కూడా హెల్ప్ చేస్తాయి. ఇందుకు కారణం.. ఇందులో కొలెస్ట్రాల్‌ని తగ్గించే గుణాలున్నాయి. కాబట్టి, బరువు తగ్గడానికి ఓట్స్ తీసుకోవడం మంచిది.

**బరువు తగ్గేందుకు..**

ఓట్సలో ఒమేగా 6 ఆయిల్, లినోలెయిక్ యాసిడ్స్ ఉన్నాయి. వీటిని సాధారణంగా మంచి కొవ్వులు అంటారు. ఇందులో మాంగనీస్, ఫాస్పరస్, మెగ్నీషియం, కాపర్, ఐరన్, జింక్, ఫోలేట్, విటమిన్ బి1, బి5, కాల్షియం, పొటాషియం, విటమిన్ బి 6, విటమిన్ బి3 వంటి ఎన్నో మూలకాలు





ఉన్నాయి. ఓట్స్‌లో ఫైబర్, ప్రోటీన్స్ పుష్కలంగా ఉన్నాయి. దీని వల్ల బరువు ఈజీగా తగ్గుతారు.

**ఏ ఓట్స్..**మనం తీసుకునే ఓట్స్ కూడా ఏవి తీసుకుంటున్నామో చూసుకోవాలి. ముఖ్యంగా ప్రాసెస్డ్ ఓట్స్ మంచివి కాదు. బరువు తగ్గేందుకు స్టీల్ కట్ ఓట్స్, రోల్డ్ ఓట్స్ మంచివి. వీటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అదే విధంగా, సాధారణ ఓట్స్ కంటే ఇన్‌స్టంట్ ఓట్స్‌లో 70 శాతం ఎక్కువ కేలరీలు ఉంటాయి.

**ఎలా ప్రిపేర్ చేయాలి..**ఓట్స్ తయారు చేసే విధానం కూడా ముఖ్యమైనది. ఓట్స్‌ని పాలు కలపకుండా తీసుకోవడం మంచిది. మరీ తీసుకోవాలనుకుంటే లో ఫ్యాట్ మిల్క్‌తో కలిపి తీసుకుంటే బరువు తగ్గుతారు.

**తీపికోసం..**ఓట్స్ ఎలాంటి రుచి ఉండవు. దీని కారణంగా మార్కెట్‌లో రుచికరంగా చేయడానికి చాలా మార్గాలు ఉన్నాయి. ఇవన్నీ నిజమైన మంచి గుణాలను నాశనం చేస్తాయి. ఓట్స్‌లో పంచదార కూడా వేయొద్దు. తీపి



కావాలనుకుంటే ఓట్స్ పండ్లు, నట్స్ వేయడం వల్ల రుచితో పాటు హెల్దీగా మారతాయి.

# ఉదయాన్నే రాగిపిండితో ఈ బ్రేక్‌ఫాస్ట్ చేసి తింటే చాలా మంచిది..





రాగుల్లో ఎన్నో అద్భుత పోషకాలు ఉన్నాయి. వీటిని తినడం వల్ల ఎముకలు, జుట్టు, చర్మం, ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. అయితే, వీటిని ఎలా తినాలో తెలియదు చాలా మందికి. వీటిని మనం బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే చాలా మంచివి. దీంతో రోజుకి కావాల్సిన శక్తి లభిస్తుంది. చాలా సమస్యలు దూరమవుతాయి. మరి అది ఎలా చేసుకుని తింటే మంచిదో తెలుసుకోండి.

**బ్రేక్‌ఫాస్ట్..**బ్రేక్‌ఫాస్ట్ చాలా ముఖ్యమైన మీల్. ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ చేసుకుని తింటే రోజంతా ఎనర్జిటిక్‌గా ఉంటారు. అందుకే, బ్రేక్‌ఫాస్ట్ మానొద్దు. దీనిని తినడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి షుగర్, హైబీపి, గుండె జబ్బులని కూడా కంట్రోల్ చేయొచ్చు. బ్రేక్‌ఫాస్ట్ మానేస్తే టైప్ 2 డయాబెటిస్ రిస్క్ పెరుగుతుంది.



**రాగి జావ..??**

**రాగులు..**ఇతర ధాన్యాలతో పోలిస్తే రాగుల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో అమైనో యాసిడ్స్ ఉంటాయి. ఐసోలూసిన్, మెథియోనిన్, ఫెనిలాలనైన్, కాల్షియం, పొటాషియంలతో పాటు ఐరన్ కూడా పుష్కలంగా ఉంటుంది. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నవారికి రాగులు చాలా మంచివి. రాగుల్లో విటమిన్ బి6, ఫోలిక్ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో డైటరీ ఫైబర్, ఫైబర్, పాలీఫెనాల్స్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ డయాబెటిక్, యాంటీ మైక్రోబయల్ గుణాలు కూడా ఉన్నాయి. రాగులతో మంచి బ్రేక్‌ఫాస్ట్ పాలప్పం చేసుకుని తినడం మంచిది. అదెలానో తెలుసుకోండి.

**పాలప్పంకి కావాల్సిన పదార్థాలు..**

**అరకప్పు రాగిపిండి, అరకప్పు గోధుమపిండి, 6 టేబుల్ స్పూన్ల కొబ్బరి తురుము, 5 టేబుల్ స్పూన్ల బొంబాయి రవ్వ 5 టేబుల్ స్పూన్ల బియ్యం, 1 టీ స్పూన్ ఉప్పు, అరకప్పు నీరు, 1 టీ స్పూన్ ఈస్ట్, 2 టేబుల్ స్పూన్ల పంచదార**

**తయారీ విధానం..** ముందుగా ఓ గిన్నె తీసుకుని అందులో ఈస్ట్ తప్పా మిగతా పదార్థాలన్ని బాగా కలపండి. అందులోనే ఒకటిన్నర కప్పుల నీరు పోసి బాగా మెత్తగా కలుపుకోవాలి. 2 నిమిషాల పాటు మెత్తగా కలుపుకుని మరో గిన్నెలో ఈస్ట్ తీసుకుని అందులో నీరు, పంచదార కలపండి.

గోరువెచ్చని నీటిలో ఈస్ట్ కలపండి.

ఇప్పుడు ఇందులో కలపిని నీరు పోసి మరికాసేప కలపండి. దీనిని 20 నుంచి 30 నిమిషాల పాటు అలానే ఉంచండి.

తర్వాత బాగా పులిసిన పిండిన పాలప్ప పాన్‌లో వేసి కాల్చి తినడమే.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY